## ప్రవళికను అభినందించిన సిఎం రేవంత్‌రెడ్డి



ప్రజాపక్షం/డిండి; చైనాలోని ఒరి డోస్‌లో జరిగిన ఆసియా అండర్ 23అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో భారత జట్టు తరుపున 4400 మీటర్ల రిలే పోటీలో పాల్గొని ఇటీవల బంగారు పతకం సాధించిన డిండి గ్రామానికి చెంది న నారిమళ్ళ ప్రవళిక శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా సిఎం ప్రవళికను అభినందించి గోల్డ్ మెడల్ అం దించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్ర మంలో మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్, గురుకుల సెక్ర టరీ పాల్గొన్నారు.

# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 19 జులై , 2026 | పేజీలు : 5

# మోస్ట్ వాంటెడ్ భూష్మి శ్రీకాంత్ నేర సామ్రాజ్యం బట్టబయలు

రెండు తెలుగు రాష్ట్రాల్లో 40 చోరీలు -ఆరుగురు అరెస్ట్, రూ.53 లక్షల సొత్తు స్వాధీనం

ఎస్‌పి శరత్ చంద్ర పవార్ వెల్లడి






ప్రజాపక్షం/నల్లగొండ: రెండు తెలుగు రాష్ట్రాల్లో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న మోస్ట్ వాంటెడ్ అంతర్ రాష్ట్ర నేరస్థుడు భూష్మి శ్రీకాంత్ అలియాస్ అమ్మిరాజు ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు ఛేదించారు. జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ శనివారం వివరాలు వెల్లడించారు.శ్రీకాంత్ ఏర్పాటు చేసిన 8మంది అంతర్‌రాష్ట్ర చోరీ ముఠాలో 6 మందిని అరెస్ట్ చేయగా,ఇద్దరు పరారీలో ఉన్నారు.నిందితుల వద్ద నుండి 260 గ్రాముల బంగారు ఆభరణాలు,5 కిలోల వెండి ఆభరణాలు,రూ.1,50లక్షల నగదు,2 టీవీలు,2 సౌండ్ బార్లు,5 ద్విచక్ర వాహనాలు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీన సొత్తు విలువ సుమారు రూ.53 లక్షలు.యువకులను మభ్యపెట్టి నేరాలకు పురిగొల్పిన శ్రీకాంత్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. శ్రీకాంత్ విజయవాడ,గుంటూరు,పల్నాడు,ప్రకాశం, నల్లగొండ ప్రాంతాల్లో వైన్ షాపుల వద్ద యువకులకు మద్యం ఇప్పించి,డబ్బులు ఖర్చు పెట్టి దగ్గరయ్యేవాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించే మార్గం చోరీలే అంటూ ప్రలోభపెట్టి నేరాల వైపు మళ్లించేవాడు.తాళాలు పగలగొట్టడం,సీసీటీవీలు తప్పించుకోవడం, దొంగసొత్తు అమ్మడం వంటి వాటిపై శిక్షణ కూడా ఇచ్చినట్లు తెలిపారు.ఇలా 9 మందితో ముఠా ఏర్పాటు చేశాడు.వీరిలో తమ్మిశెట్టి నాగరాజుకు మాత్రమే గతంలో 10కి పైగా కేసులు,డెకాయిటీ కేసులో 7 ఏళ్ల జైలు శిక్ష ఉంది.రాజమండ్రి జైల్లో శ్రీకాంత్‌తో పరిచయం ఏర్పడి అతనికి ఆశ్రయం కల్పించి నేరాలకు పాల్పడినట్లు గుర్తించారు.తెలంగాణలో 28,ఏపీలో 12 చోట్ల కలిపి మొత్తం 40 ఆస్తి నేరాలకు పాల్పడ్డారు. నిందితులు తమ్మిశెట్టి నాగరాజు, అల్లంశెట్టి సాయి కిరణ్, సమంతపు వెంకట అశోక్,ఆలేటి కోటేశ్వర్ రావు,సపావత్ నాగ కిరణ్ బాబు,పిల్లి రాజేష్. పరారీలో గాడిబోయిన గోపి సాయి,తమ్ముంద్ర రమేష్.ఈ కేసులో పనిచేసిన పోలీసు అధికారులు,సిబ్బందిని ఎస్‌పి ప్రశంసించి నగదు బహుమతులు,ప్రశంసా పత్రాలు ప్రకటించారు.

## ఫ్లైఓవర్ బ్రిడ్జి పేరుతో మాజీ ఎమ్మెల్యే రాజకీయ డ్రామాలు

గత ఎన్నికలలో ప్రజలు ఘోరంగా ఓడించిన బుద్ధి మారలేదు :నగర మేయర్



ప్రజాపక్షం/నల్లగొండ: హైదరాబాదుకు ధీటుగా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంటే జీర్ణించుకోలేక బీఆర్‌ఎస్ నాయకులు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మర్రిగూడ ఫ్లైఓవర్ ప్రారంభించాలని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ధర్నా చేయడం పట్ల ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.10 సంవత్సరాలు అధికారంలోకి ఉండి ఫ్లై ఓవర్, బ్రిడ్జిని మెడికల్ కళాశాలను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సరైన అవగాహన లేక తూతూ మంత్రంగా బ్రిడ్జిని శంకుస్థాపన చేశారని విమర్శించారు.బ్రిడ్జి కి సంబంధించి భూ సేకరణ పూర్తి చేయకుండానే పనులు ప్రారంభించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భూసేకరణకు రూ.8 కోట్లు చెల్లించి క్లియరెన్స్ ఇప్పించి డబ్బులు చెల్లించిన తర్వాతనే పనులు మొదలు పెట్టారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని బ్రిడ్జి పనులను పూర్తి చేయించాడని అన్నారు.ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని లేనిపక్షంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్ వద్ద కంచర్ల ఆధ్వర్యంలో మెరుపు ధర్నా

ప్రారంభం కాకపోవడంతో ప్రమాదాలు.. పోలీసుల అరెస్టుతో ఉద్రిక్తత

ప్రజాపక్షం/నల్లగొండ: మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్ పూర్తయి రెండు నెలలు గడుస్తున్నా ప్రారంభించకపోవడంతో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చర్లపల్లి వద్ద మెరుపు ధర్నా నిర్వహించారు.ఫ్లైఓవర్ ప్రారంభం కాకపోవడంతో ఇక్కడ పలు ప్రమాదాలు జరిగాయని,ఇప్పటికే ఒకరు మరణించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాటి కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యంతో మర్రిగూడ బైపాస్, పానగల్ బైపాస్‌ల వద్ద అనేక ప్రమాదాలు,పదుల సంఖ్యలో మరణాలు జరిగాయని ఆరోపించారు. కలెక్టర్ వచ్చి సమస్యను పరిష్కరించేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని కంచర్ల భీష్మించారు.ధర్నాకు మద్దతుగా స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావడంతో అక్కడ వందలాది వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. పోలీసులు రంగప్రవేశం చేయడంతో ఉద్రిక్తత నెలకొంది.చివరికి డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు కంచర్ల భూపాల్ రెడ్డి తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,మాజీ ఆర్వో మాలే శరణ్యారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, పలువురు కార్పొరేటర్లు, మండల పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లను అరెస్టు చేసి దేవరకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



# పెలెట్ గ్రామపంచాయతీ గోపాలయపల్లి సందర్శన



ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలులో భాగంగా మండలంలోని గోపాలయపల్లి గ్రామపంచాయతీని పైలెట్ గ్రామపంచాయతీగా ఎంపిక చేశారు.ఈ నేపథ్యంలో పిఆర్,ఆర్‌డి రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీధర్ గోపాలయపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ పంచాయతీల సమగ్ర సమాచార నిర్వహణ కోసం రూపొందించిన కొత్త ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ పనితీరును పరిశీలించారు. సాఫ్ట్‌వేర్‌లో వివిధ శాఖల సమాచారాన్ని నమోదు చేసే ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సాంకేతిక ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు.అనంతరం సెర్ప్, స్త్రీనిధి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం,గ్రామీణ మంచినీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) తదితర శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తున్న విధానాన్ని సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమాచార నమోదులో ఖచ్చితత్వం,సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ),ఎంపీడీఓ ఉమేష్, ఎంపీవో సుధాకర్,ఏపీఎం జీడికల్లు, ఏపీఓ శిరీష, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ,సర్పంచ్ జయసుధ,మార్కెట్ డైరెక్టర్, వివిధ శాఖల అధికారులు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో అతిథి అధ్యాపకుల నియామకాలకు దరఖాస్తులు

ప్రజాపక్షం/నందికొండ: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2026/27 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య తెలిపారు. సివిల్ విభాగంలో 4,కంప్యూటర్ శాస్త్రం విభాగంలో 2,విద్యుత్ విభాగంలో 3,గణితశాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం విభాగాల్లో ఒక్కో ఖాళీ చొప్పున ఉన్నాయి.సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణితో నిర్దేశిత విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జాతీయ అర్హత పరీక్ష,రాష్ట్ర అర్హత పరీక్ష,డాక్టరేట్‌తో పాటు బోధనా అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 23 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని, మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## వాహనాల వేలం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నమోదైన వివిధ కేసులకు సంబందించి స్వాధీనం చేసుకున్న వాహనాలను ఈనెల 20న వేలం వేస్తున్నట్లు దేవరకొండ ప్రొహిబేషన్ అండ్ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఈ వేలం కార్యక్రమం దేవరకొండ ఎస్‌హెచ్‌వో కార్యాలయ ప్రాంగణంలో, నల్గొండ జిల్లా ప్రొహిబేషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సమక్షంలో నిర్వహించబడుతుందని వేలంలో పాల్గొనే వారు 20వ తేది ఉదయం 10 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ వద్దకు వచ్చి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ద్విచక్ర వాహనానికి రూ. 10వేలు, నాలుగు చక్రాల వాహనానికి రూ. 30వేల సెక్యూరిటి డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## ప్రజా హృదయ విజేత అందెశ్రీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అక్షరం రానివాడైనా అద్భుత కావ్యాలు సృష్టించవచ్చని నిరూపించిన ప్రజా కవి అందెశ్రీ నేటి యువతకు, విద్యార్థులకు ఆదర్శప్రాయుడని జప్తి వీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో అందెశ్రీ 66వ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బిక్షపతి, తెలుగు ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యలు అందెశ్రీ జీవిత విశేషాలను, సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన జీవిత పోరాటాన్ని వివరించి, విలువల కూడిన చదువుల ప్రాధాన్యతను తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యడవల్లి దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, ఒట్టె మాధవి, శ్రీనివాసరెడ్డి, జల్ రామ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## క్షయవ్యాధి నిర్ధారణ శిబిరం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మండల పరిధిలోని లింగగిరి పిహెచ్‌సి పరిధిలో గల వేపలసింగారం సబ్ సెంటర్‌లో శనివారం ఎసిఎఫ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ ఆర్ పద్మ మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య శివీర్ కార్యక్రమంలో భాగంగా ఎక్స్‌రే క్యాంపు నిర్వహించిన ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం నందు యాక్టిక్ కేస్ ఫైండింగ్ శిభిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు నందు 60 సంవత్సరాలు పైబడిన మదుమేహం వ్యాధి లక్షణాలు, క్షయవ్యాధి లక్షణాలు ఉన్నటువంటి వారు, గత ఐదు సంవత్సరాలుగా క్షయ పేషంట్లు కుటుంబ సభ్యులకు మద్యపానం, దూమపానం, పోషకహారం లోపంతో బరువు తక్కువగా ఉన్న 12 మందిని గుర్తించి వారి నుండి తెమడ నమూనాలు సేకరించి పరీక్ష నిమిత్తం సూర్యాపేట ల్యాబ్‌కు పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఆరోగ్య ఉప కేంద్రం నెలకు కనీసం రెండుసార్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, సావిత్రి, ఆశా కార్యకర్తలు జ్యోతి, అనిత పాల్గొన్నారు.



## కోహెన్స్ ఫార్మపై చర్యలు చేపట్టాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతున్న కోహెన్స్ (సువెన్) ఫార్మాపై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ధర్మభిక్షం భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 5, 6, 18 వార్డులకు విస్తరించి ఉన్న వస్త్రాంతండ, దాసాయిగూడెం, దురాజుపల్లి, శాంతినగర్ ఆ ప్రాంతవాసులు కోహెన్స్ ఫార్మా వారు కలుషితమైన నీటిని విడుదల చేయడం వల్ల భూగర్భ జలాలన్నీ కలుషితం అవుతున్నాయన్నారు. ఆ నీటి నుంచి వచ్చే విషవాయువులతో వచ్చే దుర్వాసన వల్ల పిల్లలు, పెద్దలు, మహిళలు, వృద్ధుల ప్రాణాలతో చెలగాటమాడుతూ వారు అనారోగ్యానికి గురవుతున్నా పట్టించుకోకుండా ఫార్మా కంపెనీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎస్ఆర్ నిధులు ఉన్నప్పటికి ప్రజల అభివృద్ధికి కేటాయించకుండా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అక్కడి రైతులు పంటలు పండించినప్పటికి ఈ కలుషిత నీరు వల్ల పంట నష్టం జరుగుతుందని ఆ రైతులను కూలీలుగా మార్చి వారి ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కంపెనీని ఇక్కడ లేకుండా దూర ప్రాంతానికి తరలించాలని కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నాయకులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, కప్పల రాము, వెంకన్న పాల్గొన్నారు.

## ప్రతీ నీటి చుక్కనూ సద్వినియోగం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** వర్షపు నీటి సంరక్షణ ద్వారా భూగర్భ జలాలను పరిరక్షించడంతో పాటు భావితరాలకు నీటి భద్రత కల్పించవచ్చని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. నీటి సంరక్షణపై చిన్నారుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పునకు దోహదపడుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన క్యాచ్ ది రైన్ సేవ్ వాటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని జిఆర్ వివేకవాణి పాఠశాలలో వర్షపు నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో కురిసే ప్రతి చుక్క నీటిని సద్వినియోగం చేసుకోవడం నేటి అవసరమన్నారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుడిమళ్ల సంతోష్ శర్మ, ప్రిన్సిపాల్ స్వప్న, వార్డు కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, శ్రీనివాస్, పర్యావరణ ఇంజనీర్ శివప్రసాద్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ అఖిల్, వార్డు అధికారి రాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు పరిహారం చెల్లించాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పట్టభూములు కోల్పోతున్న రైతులకు తగిన పరిహారం చెల్లించాలని కోరుతూ శనివారం అర్‌అండ్‌బి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ హుజూర్‌నగర్ పడిగరాయి గుట్ట ఆర్చ్ వద్ద నుండి రామలక్ష్మిపురం గ్రామం వరకు అర్‌అండ్‌బి అధికారులు రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పట్టా భూములనుసేకరించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. తమ పూర్వికుల నుండి వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్నామని, హుజూర్‌నగర్, రామలక్ష్మిపురం గ్రామంలోని రెవిన్యూ పరిధిలోని వివిధ సర్వే నెంబర్లలో చట్టబద్ధమైన పట్ట భూములున్నాయని పేర్కొన్నారు. ఈ భూములే తమ కుటుంబాలకు ఏకైన జీవనాధారమని అన్నారు. తామంతా చిన్న, సన్నకారు రైతులమని, ఎకరం నుండి ఐదు ఎకరాల వరకు రోడ్డును అనుకుని ఉన్న రైతులమని చెప్పారు. ప్రస్తుతం హుజూర్‌నగర్ పడిగరాయి గుట్ట ఆర్చ్ దగ్గర రామలక్ష్మిపురం గ్రామం వరకు జరుగుతున్న ప్రధాన రహదారి రోడ్డు వెడల్పు పనులు తమ పట్టా భూములలోకి వస్తున్నాయని, ఈ రోడ్డు విస్తరణ పనుల వల్ల గ్రామానికి చెందిన సుమారు 25 మందికి పైగా రైతులు తమ సొంత భూములను, జీవనోపాధిని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మర్రి జితేందర్‌రెడ్డి, జెట్టి తేజస్, దొంతిరెడ్డి శంభిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బండారు రవి, రాములు, భాగ్యమ్మ, కొప్పుల వెంకటరెడ్డి, చైతన్య పాల్గొన్నారు.

## ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకుందాం....

**ప్రజాపక్షం/కోదాడ:** ఐక్యమత్యతతో సంఘాన్ని బలోపేతం చేసుకుందామని సామిల్ టింబర్ డిపో అసోసియేషన్ అధ్యక్షులు చెన్నమల్లు నర్సింహాచారి అన్నారు. శనివారం కోదాడ పట్టనంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. యాజమానులు హక్కుల రక్షణకు, వ్యాపారాల్లో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించడానికి అసోసియేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సామిల్ పరిశ్రమ రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగాదమని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కొల్లూరి వేణుగోపాల్, కోశాధికారి గోల్లపల్లి బాలకృష్ణ, రాష్ట్ర నాయకులు అనిల్, భరత్, పటేల్ షమ్మి, ఉపేంద్రచారి, పమ్మి, నాగబ్రహ్మాచారి, కొత్త శంకర్, రంజిత్ నాయక్, ఇటికల శివబ్రహ్మాచారి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.





## దాడిని ఖండించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఓ టివి డిబెట్‌లో శాంతియుత చర్చల్లో పాల్గొన్న హిందూమత ఆధ్యాత్మికవేత్త జై భారత్ రమణమూర్తిపై మతోన్మాది కశ్యపరెడ్డి చేసిన దాడిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, జైభారత్ సంస్థ జిల్లా బాధ్యులు గుండు వెంకన్నలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద రమణమూర్తిపై జరిగిన దాడిని ఖండిస్తూ కెవిపిఎస్, జై భారత్ సంస్థ, సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో, దేశంలో రోజురోజుకి ప్రజల్లో అభద్రత, అశాంతి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు మట్టిపల్లి సైదులు, వెంకన్న, జె. నరసింహారావు, ఫక్రుద్దీన్, అస్రార్ సాబ్, వెంకట యాదవ్, నాగయ్య, కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తమ ఓటును కాపాడుకోవాలి



**ప్రజాపక్షం/పాలకవీడు:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ప్రొగ్రాంను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అదేశానుసారం పాలకవీడు మండలంలో విజయవంతం చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మీసాల ఉపేందర్ తెలిపారు. శనివారం మండలంలోని హన్మయ్యగూడెం, నాగిరెడ్డిగూడెం 58, 59 బూత్‌లలో సర్ ప్రొగ్రాం జాబితాను పరిశీలించి మాట్లాడారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సర్ ప్రొగ్రాంను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. తమ పార్టీ ఎజెంట్లు, నాయకులు బూత్ లెవల్ ఆఫీసర్ల కృషితో 21287 ఓట్లకు గానూ 17360 ఓట్లు 81.55 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్లు వెల్లండించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిగూడెం సర్పంచ్ మంద నాగయ్య, హన్మయ్యగూడెం ఉప సర్పంచ్ ఒంటెద్దు సైదిరెడ్డి, బిఎల్‌వోలు మణేమ్మ, ధనమ్మ, కోఆర్డినేటర్ పేరుమల్ల రమేష్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని మున్సిపాలిటిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిపిసి చైర్మన్ ఇంజమూరి శ్రావణి, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయం విద్యార్థుల హాజరు మెరుగుదల, క్రమశిక్షణ, విద్యాభివృద్ధికి దోహదపడతుందన్నారు. పాఠశాల మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో అధిక సంఖ్యలో విద్యార్థులను పాఠశాలలో చేర్పించారని, ఇది ఎంతో హార్షించదగ్గ విషయమని కొనియాడారు. తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాఠశాల సమావేశాలకు హాజరు కావాలని కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

**ప్రజాపక్షం/తిప్పర్తి:** మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు,మండలంలో ఇసుక అక్రమ రవాణా,మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఇరుగు రవిస్పష్టం చేశారు.తిప్పర్తి ఎస్ఐగా రవి శనివారం బాధ్యతలు స్వీకరించారు.బదిలీపై వెళ్లిన శంకర్ వి.ఆర్ స్థానంలో ఆయన నియమితులయ్యారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు.

# ఇందిరమ్మ కాలనీ ప్రజలకు తప్పని తిప్పలు

## పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ శివారులో ఇందిరమ్మ కాలనీకి చెందిన గర్భిణీలు, చిన్నారులు, గ్రామస్తులు స్కూల్‌కు వెళ్లాలన్న, రేషన్ తేచ్చుకోవాలన్నా, అంగన్‌వాడీ స్కూల్‌కు పంపాలన్న అంగన్‌వాడీ సరుకులకు వృద్దులు ఫించన్ తీసుకోవాలన్న వెంకట్రాపురం గ్రామానికి రెండు కిలోమీటర్లు నడిచి తెచ్చుకునే పరిస్థితి ఏర్పడుతున్నదని కొన్ని సంవత్సరాల నుంచి అధికారులకు మొర పెట్టుకున్న పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి మా కాలనికి వసతులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ నాయకులను సన్మానించిన యువకులు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఇటీవల నల్గొండ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులుగా నియమించబడిన దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డిలను గుమ్మడవల్లి గ్రామ యువకులు శనివారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గుమ్మడవల్లి గ్రామ ఉప సర్పంచ్ బచ్చనబోయిన శ్రీను, మాజీ సర్పంచ్ ఆదిరాల రాము, యువజన నాయకులు షేక్ ఫయాజ్, శంకర్, మహేష్, నర్సింహా, శ్రీశైలం, నాగరాజు, కే. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అమూల్యమైనది

**ప్రజాపక్షం/హాలియా:** ఓటు హక్కు ఎంతో విలువైన ఆయుధమని దానిని కలిగి ఉండాలంటే ప్రతి ఒక్కరు సర్ లో నమోదు చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీలోని ఒకటవ వార్డులో సర్ పై అవగాహన కల్పిస్తూ దరఖాస్తు ఎలా నింపాలు స్థానిక ప్రజలకు చూపించి ఓటు నమోదు చేసుకునేలా ప్రచారం చేశారు.ఒకటో వార్డులు బిఎల్‌వి,బిఎల్‌ఓలతో కలిసి సర్ పై అవగాహన కల్పించి దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఓట్లు తొలగించుకోదలచినవారు డిక్లరేషన్ ఫామ్ పూర్తి చేసి బిఎల్‌వి, బిఎల్‌ఓ లకు అందజేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో సురభి హరి బాబు, కుమార్, రాజశేఖర్, కృష్ణ, రంగమ్మ, కుశాంత్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తొలి మెగా తల్లిదండ్రుల సమావేశం



**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు మౌలిక వసతుల కల్పనకు గ్రామ పంచాయతీ తరుపున పూర్తి మద్దతు ఇస్తామని మేళ్లచెరువు గ్రామ సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం పాఠశాల ఆవరణలో ఈ విద్యా స ంవత్సరపు మొట్ట మొదటి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అసోసియేషన్ సమావేశం అంత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారపురెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ సమావేశానికి 30 మందికి పైగా విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై తమ అమూల్యమైన సానుకూల అభిప్రాయాలను పంచుకున్నారు. పాఠశాల బోధన పద్ధతులు, క్రమశిక్షణ చాల బాగున్నాయని కొనియాడారు. గతంతో పోలిస్తే స్కూల్ వాతావరణం మారిందని అన్నారు. మా అబ్బాయి స్కూల్ నుండి ఇంటికి రాగానే ఎవరి ఒత్తిడి లేకుండా తనంతట తానుగా హోంవర్కు పూర్తి చేసుకుంటున్నాడని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పూరి గుడిసె ఉన్న ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు



**ప్రజాపక్షం/నిడమనూరు:** మండలంలోని అన్ని గ్రామాల్లో పూరి గుడిసెలు ఉన్న వారిని గుర్తించి ఇందిర ఇండ్లు కేటాయించడంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం సూచించారు,గ్రామాలలో పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించేందుకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో గెజిటెడ్ ఆఫీసర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు, పైరవీలకు ప్రలోభాలకు గురై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని నీరు కార్చవద్దని ఆదేశించారు, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ ఉద్దేశాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు, ఈ సందర్భంగా 29 గ్రామాలలో పూరి గుడిసెలు గుర్తించేందుకు 12 మంది గెజిటెడ్ అధికారులను నియమించారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో ఇమామ్,ఏవో మునికృష్ణ, ఎంఈఓ లావూరి వెంకన్న, గౌతమ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహిళలు,బాలికల భద్రతకు జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,విద్యార్థినులు నిర్భయంగా తమ విద్యను కొనసాగించేలా భద్రతా వాతావరణం కల్పించడమే పోలీస్ అక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మహిళా పోలీసులు తెలిపారు. శనివారం పట్టణములోని మహిళా కళాశాలలో మహిళా పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అక్క అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థినులకు ఆకతాయిల వేధింపులు, ఈవ్‌టీజింగ్,ర్యాగింగ్,సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలు,వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోకూడదనే అంశాలపై వ్యాప్తంగా అవగాహన క ల్పించారు. అనంతరం మహిళ పోలీసులు మాట్లాడు తూ ఎవరైనా వేధింపులకు పాల్పడినా లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైనా వెంటనే డయల్100, షీ టీమ్స్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.పోలీస్ అక్క కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# నల్లగొండ టూ టౌన్ సిఐగా ఆదిరెడ్డి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నేరాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించబోమని అలాగే ప్రజల భద్రతకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని టూ టౌన్ సిఐ ఆదిరెడ్డి హెచ్చరించారు.గతంలో టూటౌన్ సిఐ గా బాధ్యతలు నిర్వహించిన రాఘవరావు హాలియాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో శనివారం నల్లగొండ టూటౌన్ సిఐ గా ఆదిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు.అనంతరం పోలీస్ స్టేషన్లో పోలీసులతో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూటూ టౌన్ పరిధిలో రౌడీషీటర్లు, గంజాయి ముఠాలు, సంఘవిద్రోహ శక్తులపై ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్,డిఎస్‌పి శివరాం రెడ్డి ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటామని ప్రజలు నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

# నార్కట్‌పల్లిలో 'పోలీస్ అక్క'

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** తెలంగాణ పోలీస్ మహిళల భద్రతకు కట్టుబడి ఉందని నార్కట్‌పల్లి ఎస్ఐ విష్ణు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం,డీజీపీ ఆదేశాలు మరియు జిల్లా ఎస్‌పి మార్గదర్శకాల మేరకు సైబర్ నేరాలు,మహిళా భద్రతపై అవగాహన కల్పించేందుకు శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పోలీస్ అక్క కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు సోషల్ మీడియా సురక్షిత వినియోగం, ఫేక్ అకౌంట్లు, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ బుల్లీయింగ్,స్టాకింగ్, మహిళలపై జరిగే నేరాల గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, 1930, 181,1098 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని సూచించారు.మహిళలపై జరిగే ఏ నేరాన్నైనా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.పాఠశాల యాజమాన్యం గడగోజు యాదగిరి, పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# విద్యుత్ బకాయిలను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామ పంచాయతీలకు ఇటీవల విద్యుత్ శాఖ వారు లక్షలరూపాయల విద్యుత్ బకాయిలు చెల్లించాలని నోటీసులు పంపడం చాల అన్యాయమని, ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీల విద్యుత్ బకాయిలను రద్దు చేయాలని సర్పంచులు కడియాల పద్మ అప్పయ్య, బచ్చలకూర శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం విద్యుత్ బకాయిలు రద్దు చేయాలని, అలాగే ఉచిత విద్యుత్‌ను గ్రామ పంచాయతీలకు ఇవ్వాలని కోరుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు రాకపోగా గ్రామాలను అభివృద్ధి చేసుకోలేకపోతున్నామని, గ్రామంలోని అభివృద్ధి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగానే ఉన్నదని, నిధులు లేక అల్లాడిపోతున్న గ్రామ పంచాయతీలకు విద్యుత్ బకాయిలు పేరుతో లక్షల రూపాయలు చెల్లించమంటే ఎక్కడ నుండి తెచ్చి కట్టాలో అర్థం కాక అయోమయంలో ఉన్నమని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకుని విద్యుత్ బకాయిలు రద్దుచేసి ఉచిత విద్యుత్ ఇచ్చి గ్రామ పంచాయతీలను ఆదుకోవాలని వారు కోరారు.

# పారిశుద్ధ్య కార్మికులకు కనీస సౌకర్యాలు కరువు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పారిశుద్ధ్య కార్మికులకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలలో పొద్దుపొద్దునే విధుల్లోకి చేరి ప్రజలు నిద్రలేవకముందే గ్రామాలను శుభ్రం చేసి, మురుగు కాలువలను శుభ్రం చేసి, చెత్తను తీసుకువెళ్ళి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస సౌకర్యలు అయిన యూనిఫాంలు, బూట్లు, చెత్తను, మురుగు కాల్వలను శుభ్రం చేసే క్రమంలో చేతులకు గ్లౌజులు లేకపోవడంతో వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, కనీస సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం కావాల్సిన యూనిఫాంలు, గ్లౌజులు, బూట్లు, సబ్బులను అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని మండల జేఏసి అధ్యక్షులు బూడిద రాములు డిమాండ్ చేశారు.

# కోతుల దాడిలో వృద్ధుడికి గాయాలు



**ప్రజాపక్షం/నిడమనూరు:** కోతుల దాడిలో ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడిన ఘటన మండలపరిధి గంగినపల్లివారి గూడెంలో చోటుచేసుకుంది, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా గ్రామంలో కోతుల బెడద ఆందోళన కలిగిస్తున్నప్ప టికిని శనివారం గ్రామానికి చెందిన గక్కినపల్లి మధుసూదన్ రెడ్డి (85) అనే వృద్ధుడిపై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి, కోతుల దాడిలో తీవ్రంగా గాయపడిన గక్కినపల్లి మధుసూదన్ రెడ్డి నీ చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రీప్రైమరీ ఇన్స్‌స్ట్రక్టర్ పోస్టుల సీనియారిటీ లిస్టు విడుదల

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు సంబంధించి 1:1 టెంటేటివ్ సీనియార్టి లిస్టు ప్రకటించినట్లు మండల ఎంఈఓ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి అభ్యర్థుల జాబితా కార్యాలయం ముందు ప్రకటించినట్లు చెప్పారు.

# తక్కువ నీటి పంటల సాగుకు ప్రాధాన్యం

**ప్రజాపక్షం/నాంపల్లి:** ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ వానాకాలంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ వ్యవధి, తక్కువ నీరు అవసరమయ్యే పంటలను ఎంపిక చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బండారు శివ సూచించారు. మండల కేంద్రంలో శనివారం పత్తి పంటలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నీటి లభ్యతను బట్టి వరి సాగు చేపట్టాలని తెలిపారు.పంటల్లో తేమ సంరక్షణ చర్యలు చేపట్టడంతో పాటు సమతుల్య ఎరువుల వినియోగం,పురుగులుతెగుళ్లపై నిరంతర పర్యవేక్షణ చేయాలని కోరారు. అవసరమైన సాంకేతిక సూచనల కోసం సమీప వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈఓ)ని సంప్రదించాలని రైతులకు సూచించారు.

# దివ్యశ్రీకి పుట్టినరోజు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/నాంపల్లి** : పట్టణ కేంద్రానికి చెందిన కామిశెట్టి దివ్యశ్రీ జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హైద్రాబాద్‌లో ఉన్న తన నివాస గృహాన్నికి దివ్యశ్రీని పిలిపించుకుని శాలువాతో సన్మానం చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాలలో మొట్టమొదట మార్కులు సాధించినందుకు ఇక ముందు గ్రూప్ పరీక్షలలో విజయం సాధించాలని ఆయన కోరారు.

# స్టడీ మెటీరియల్ పంపిణీ



**ప్రజాపక్షం/నకిరేకల్** : మండలం చిత్తలూరు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో శనివారం నిర్వహించిన పేరెంట్స్‌టీచర్స్ సమావేశంలో దాతలు తూడి మధు, తూడి మోహన్, తూడి కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీలు,ఎగ్జామినేషన్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.అలాగే అత్యవసర పరిస్థితుల్లోవినియోగించేందుకు పాఠశాలకు ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌ను అందజేశారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెడ్మాస్టర్ ఆర్.జ్యోతి, శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి,చిత్తలూరు సర్పంచ్ గిరగాని వెంకన్న,మాజీ సర్పంచ్ బొమ్మగాని రవి,ఉపసర్పంచ్ యనమల్ల శంకర్ హాజరయ్యారు.

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా వంశీకృష్ణ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి శరత్ చంద్ర ఇటీవల పదవి విరమణ పొందడంతో వేటింగ్ ఫర్ పోస్టింగ్‌లో ఉన్న స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ బి.వంశీ కృష్ణను నల్లగొం డ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ప్రభు త్వం నియమించింది. వంశీకృష్ణ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.నగర అభివృద్ధి, పారిశుద్ధం, పౌర సేవలపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉంది.కొత్త కమిషనర్ రాకతో పెండింగ్ అభివృద్ధి పనులకు వేగం పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు నగర ప్రజలు.

# వరి విస్తీర్ణం తగ్గించి కంది, జొన్న, సజ్జలు సాగుచేయాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:**ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం వలన భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయని మండల వ్యవసాయ విస్తరణ అధికారి హర్షిత అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోర్లలో నీటి మట్టాలు తగ్గుతున్నాయని,అలాగే చెరువులు పూర్తి స్థాయిలో నిండే పరిస్థితి కనిపించడం లేదని తెలిపారు. చివరి దశలో వర్షాలు వచ్చినా కూడా చెరువులు పూర్తిగా నిండే అవకాశం తక్కువగా ఉందన్నారు.అందువల్ల రైతులు మొత్తం విస్తీర్ణంలో వరి సాగు చేయకుండా, కొంత భాగంలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో బోర్లు, చెరువుల ద్వారా నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయంగా కంది,జొన్న, సజ్జ, రాగి,కొర్ర వంటి పంటలు,నువ్వులు, ఆముదాలు వంటి నూనె గింజల పంటలు,కూరగాయలు సాగు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిరంతర డ్రై స్పెల్ కారణంగా పంటలు తీవ్ర తేమ ఒత్తిడికి గురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మొక్కలు భూమి నుండి నీరు, పోషకాలను గ్రహించే సామర్థ్యం తగ్గుతుంది. ఎరువులు పిచికారీ చేయాలని సూచించారు.

# ఆషాఢ వేళ..అరచేతుల్లో గోరింటాకు



**ప్రజాపక్షం/నకిరేకల్** : ఆషాఢ మాసం వచ్చిందంటే తెలుగింటి ఆడపడుచుల అరచేతుల్లో గోరింటాకు మెరిసిపోవడం ఆనవాయితీ. గ్రీష్మ రుతువు ముగిసి వర్షాకాలం ప్రారంభమయ్యే ఈ సంధికాలంలో వాతావరణ మార్పుల కారణంగా వచ్చే అనారోగ్యాల నుంచి రక్షణ కల్పించడంలో గోరింటాకుకు ఔషధ గుణాలు ఉన్నాయని పెద్దలు చెబుతుంటారు.శరీరంలోని వేడిని తగ్గించడంతో పాటు చల్లదనాన్ని కలిగించే గుణాలు దీనికి ఉన్నాయని భావిస్తారు. ఈ నేపథ్యంలో శనివారం నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులోని శాంతినగర్ కాలనీలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు.స్థానిక నివాసి బొమ్మిడి గీత నివాసంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బొమ్మిడి గీతశ్రీనివాస్ దంపతులతో పాటు పండుగ సునీత,బహురోజు ఇందిర,పద్మ ,అరుణ,నారాయణమ్మ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన ధర్మేందర్



**ప్రజాపక్షం/చండూరుః** మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిని హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన చండూరు చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షుడు పున్న ధర్మేందర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నూతనంగా చండూరు చేనేత సహకారం సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన పున్న ధర్మేందర్‌ను అభినందించారు. సంఘం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో చండూరు మాజీ సర్పంచ్‌లు కోడి గిరిబాబు, కలిమికొండ జనార్ధన్ , మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు పున్న రాజు, గుర్రం బిక్షమయ్య , పులిపాటి ప్రసన్న, చేనేత సంఘం కార్యదర్శి గంజి అశోక్ , చెరుపల్లి కృష్ణ , కోమటి ఓంకారం , తిరందాసు నర్సింహ్మా, జూలూరు వెంకటేశం , గంజి శ్రీనివాసులు, తిరందాసు శ్రీను, మస్న ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** స్వర్ణకారులు,విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు రాచకొండ గిరి డిమాండ్ చేశారు.పక్క రాష్ట్రాల్లో కంసాలి వృత్తిదారులకు పుస్తె, మెట్టెలు తయారీ చేసే హక్కుదారులని ప్రభుత్వం జీవోలు జారీ చేసిందని,అదే విధంగా తెలంగాణలోనూ అమలు చేయాలని కోరారు.కార్పొరేట్ జువెలరీ షాపులు రావడం,బంగారం ధరలు పెరగడం వల్ల గ్రామీణ స్థాయిలో కులవృత్తిపై ఆధారపడి జీవించే కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. ఫలితంగా స్వర్ణకారుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి,దాని ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.బోర్డు ఏర్పాటు చేసేంత వరకు నల్లగొండ జిల్లా నుంచి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలాచారి,కన్నెకంటి సత్యం,చోల్లెటి శ్రీనివాసాచారి, మండల అధ్యక్షులు అందోజు మహేందర్, పిన్నోజు ఉపేంద్ర చారి,దాసోజు వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# నెల్సన్ మండేలా పోరాటం స్ఫూర్తిదాయకం




**ప్రజాపక్షం/నకిరేకల్:** దక్షిణాఫ్రికాలో వివక్షకు వ్యతిరేకంగా సత్యాగ్రహ స్ఫూర్తితో పోరాడి ప్రజాస్వామ్య స్థాపనకు విశేష కృషి చేసిన నెల్సన్ మండేలా పోరాటం నేటి తరానికిస్ఫూర్తిదాయకమని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులుప్రొఫసర్ బెల్లి యాదయ్య అన్నారు. నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా శనివారం కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మండేలా చైతన్య దీప్తి అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.ప్రపంచవ్యాప్తంగా పేదలు, నిమ్నవర్గాలు, నల్లజాతీయులపై జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా మండేలా జీవితాంతం పోరాడారని,తన ఆశయాల కోసం దశాబ్దాల పాటు జైలు జీవితం అనుభవించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి. మధుసూదన్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ నాగు,ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాసాచారి,శ్రీనివాస్,హరిత,శంకర్,రవీందర్,శివశంకర్, సుభాషిణి, నర్సింహాచారి, ఉపేందర్,కార్యాలయ సిబ్బంది వెంకన్న, వెంకట్ రెడ్డి, కార్తీక్ పాల్గొన్నారు.



# నాంపల్లి చేనేత సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండల కేంద్రంలోని నరసింహ స్వామి చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా జరిగింది.ఎన్నికల అధికారి నాగిళ్ల మురళి,నూతన అధ్యక్షురాలు నక్క యాదమ్మ భువనేశ్వర్‌తో పాటు ఉపాధ్యక్షుడు గంజి సంజీవ్, ప్రధాన కార్యదర్శి కోట లక్ష్మి అయోధ్య,కోశాధికారి రుద్ర వెంకటేశ్వర్లు,డైరెక్టర్లు,కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్,పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు నక్క చంద్రమౌళి చేతుల మీదుగా నూతన సంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో కర్నాటి జయప్రకాశ్, సంగెపు పరంధాములు,నక్క విద్యాసాగర్,పిల్లలమర్రి రంగయ్య,సిరిపోతు శ్రీరాములు,పున్న కోటేశ్వర్,కర్నాటి నాగరాజు, శిరందాసు కేశవులు పాల్గొన్నారు.

# పేరెంట్స్ భాగస్వామ్యం కీలకం



**ప్రజాపక్షం/నకిరేకల్:** విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరమని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. శనివారం తాటికల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని, ఏదైనా కారణంతో హాజరు కాలేకపోతే ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పాఠశాలలో జరిగే బోధనపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకుని ఇంటి వద్ద చదువుకు ప్రోత్సహించాలని,విద్యార్థుల చదువు, ప్రవర్తన, ప్రగతిపై తరచూ ఉపాధ్యాయులతో చర్చించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న,పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు,డాక్టర్ సాగర్ల సత్తయ్య,నర్రా వెంకటరెడ్డి,నూకల జానయ్య,చింతమల్ల చరిష్మా తల్లిదండ్రులు కారింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎస్‌సి హాస్టల్‌లో వసతులు లేక విద్యార్థుల అవస్థలు

**ప్రజాపక్షం/నందికొండ:**హిల్ కాలనీలోని ఎస్‌సి హాస్టల్‌లో నెలకొన్న సమస్యలపై కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేశారు.ఈసందర్భంగా కేవీపీఎస్ జిల్లా నాయకుడు దొంతాల నాగార్జున మాట్లాడుతూ హాస్టల్‌లో మరుగుదొడ్ల కొరతతో విద్యార్థులు బహిర్భూమికి అడవిలోకి వెళ్లాల్సి వస్తుందని, ఇది వారి భద్రతకు ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాలకు భవనం కారడం,మెనూ ప్రకారం భోజనం అందకపోవడం,విద్యుత్ అంతరాయాలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.ఈకార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి చుక్క రమేష్,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు






**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నియోజక వర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కేక్‌లను కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేయడంతోపాటు అల్పాహార పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, నాయకులు వై. వెంకటేశ్వర్లు, ఉప్పల ఆనంద్, మాజీ కౌన్సిలర్ ఎస్‌కె భాషామియా, మాజీ ఎంపిపి నెమ్మాది బిక్షం, మాజీ జడ్‌పిటిసి జీడి బిక్షం, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాల సైదులు గౌడ్ పాల్గొన్నారు. కొత్తబస్టాండ్ సమీపంలోని ఫ్లైఓవర్ వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ శ్రవంతి గౌడ్ ఆధ్వర్యంలో పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. 48వ వార్డు ,27వ వార్డులో నాయకులు కక్కిరేణి నాగయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి మిఠాయిలను పంపిణీ చేశారు. 35వ వార్డు లోని చర్చి కంపౌండ్‌లో పార్టీ ఇంచార్జి గద్దల విజయశేఖర్, ఆదిముళ్ళ విజయశ్రీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు షూ పంపిణీ చేశారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ తొలి విద్యా శాఖ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, చింత మనిషే, సూర్యాపేట నియోజక వర్గ పాస్టర్స్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి



యుగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిభిరంలో గాజుల మల్కాపురం గ్రామ మాజీ సర్పంచ్, ప్రముఖ నాయకులు కుందూరు ప్రభాకర్ రెడ్డి రక్తదానం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బచ్చలకూరి రామచంద్ర, సైదా, జక్కి వెంకన్న, బచ్చలకూరి రాంబాబు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డికే దక్కుతుందని పలువురు నాయకులు అన్నారు. శనివారం జగదీష్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని అపూర్వ బదిరుల పాఠశాలలో బధిర విద్యార్థుల నడుమ కేక్ కట్ చేసి అన్నదానం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరిన్ భూతాన్ని తరిమికొట్టిన ఘనత మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికే దక్కుతుందని బిఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షులు నల్లగుంట్ల అయోధ్య, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తలమల్ల హసేన్‌లు అన్నారు. శనివారం జగదీష్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద బిఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గోవులకు పండ్లు తినిపించి జన్మదిన వేడుకలను నిర్వహించి మాట్లాడారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పట్టణంలోని 9వ వార్డులో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి, జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, వార్డులో అన్నదానం చేశారు.



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండలంలోని నాగులపహాడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు కొండ జానకిరాముడు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదీష్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు బసిరెడ్డి



ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి నెమ్మాది బిక్షం, దొంగరి యుగంధర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** నేరేడుగొమ్ము మండల కేంద్రంలో శనివారం మాజీ మంత్రి, సూర్యపేట ఎంఎల్‌ఏ గుంతకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ బాలయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్, మాజీ వైస్ ఎంపిపి రాములు, నగేష్, తరుణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మున్సిపాలిటికి చెందిన రమణ క్యాన్సర్‌తో బాధపడుతుంది. ఈ నేపథ్యంలో ఎన్నారై జైపాల్‌రెడ్డి అందించిన సహకారంతో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమారన్ శనివారం ఆమెకు పదివేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. అనంతరం నిర్వహించిన మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆమెతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో పల్లెపంగు నాగరాజు, రామ్, సైదులు, షేక్ మన్సూర్‌అలీ, కరుణాకర్‌గౌడ్, నళిని పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మున్సిపాలిటి, మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాజీ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎంఎల్‌ఏ గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుత్తికొండ ప్రమీలవెంకటరమణారెడ్డి, వీరంరెడ్డి శంభిరెడ్డి,



కీత రామారావు, బోద సైదిరెడ్డి, రామనాథం, బచ్చలకూర శ్రీను, మాశెట్టి శ్రీహరి, బొలిశెట్టి సుధీర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హాలియా:** మాజీమంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు హాలియాలో ఘనంగా నిర్వహించారు. శనివారం హాలియాలోని అనన్య వెంచర్, మాజీ ఎమ్మెల్యే నివాసంలో పార్టీ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, వడ్డే సతీష్ రెడ్డి, ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, వర్ర వెంకటరెడ్డి, సురభి రాంబాబు, అన్నెపాక శ్రీనివాస్, చిట్టిపోలు శ్రీనివాస్, అంజద్ ఖాన్, ఆవుల పురుషోత్తం, వెంకటేశ్వర్లు, కర్ణ నర్సిరెడ్డి, చాపల సైదులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ మార్గదర్శకంలో నల్లగొండ జిల్లా అభివృద్ధికి జగదీష్‌రెడ్డి ఎంతో కృషి చేశారని, ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎండి.యూసుఫ్, జొన్నలగడ్డ రంగారెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్ ఉన్నారు.



చింతలపాలెం


చివ్వెంల


పెన్‌పహాడ్


నకిరేకల్


చండూరు